నా రచనలు

1	అశ్రుఝరి (కవితాసంపుటి)	-	1992
2.	అల (కవితా సంపుటి)	-	1993
3.	వ్యాస ప్రసాదం	-	1994
4.	కాంతి బంధం (కవితా సంపుటి)	-	1995
5.	లక్షణ దీపిక	-	1996
6.	శ్రీ సాయి కిరణాలు	-	1996
7.	ఆరిపోనిచేవ్రాలు (కవితా సంపుటి)	-	1996
8.	భగవద్గీతాను శీలన	-	1997
9.	మైత్రీ సౌందర్యము	-	1997
10.	వేదమాత గాయత్రి	-	1998
11.	శివదర్శిని	-	1998
12.	ఇంకా ఏదోకావాలి (కవితాసంపుటి)	-	1999
13.	శ్రీ సాయిదశకం	-	2000
14.	శ్రీ లలితానామ సహస్రార్థము	-	2000
15.	శ్రీరామదర్శిని	-	2001
16	హృదయబిందువులు (కవితాసంపుటి)	-	2001
17.	భక్తిమార్గము	-	2002
18.	శ్రీ కృష్ణదర్శిని	-	2002
19.	భక్తిమాల	-	2002
20.	శ్రీరామగీతోపదేశము	-	2002
21.	భక్తి ప్రసూనాలు	-	2002
22.	బాలవికాసిని	-	2003
23.	CHILDREN ! CITIZENS OF FUTURE (ENGLISH)	-	ముద్రణకావలసినది

“బాల వికాసిని”

కృష్ణ ప్రసాద్

బాల వికాసిని

ప్రథమముద్రణ : ఏప్రిల్,2003

ప్రతులు : 500

వెల : రు. 30/-

ముఖచిత్రం : శ్రీమతి జొన్నలగడ్డ రాజ్యలక్ష్మి

ప్రతులకు : జె. ఎస్ ఆర్. కె. ప్రసాద్, ఎమ్.ఎస్.సి,

15-25/2, శ్రీకోదండరామ నగర్

దిల్‌సుక్‌నగర్, హైదరాబాద్ - 500060

ఫోన్ : 24061241.

ముద్రణ :

విజయలక్ష్మి ప్రింటర్స్

చైతన్యపురి, దిల్‌సుక్‌నగర్, హైదరాబాద్.

ఫోన్ : 24044586

అంకితం :

చదువుల తల్లి పాదపద్మములకు

“కవి కౌస్తుభ”
డా . ఆచార్య తిరుమల
301, నందిని కాంప్లెక్స్, మొజంజాహిమార్కెట్.
హైదరాబాదు - 500 095
ఫోన్ : 24619066

అక్షర కవచం

చిన్న చిన్న పుస్తకాల్లో పెద్ద పెద్ద విషయాలు భద్రపరచి అందించే అలవాటున్న కృష్ణప్రసాద్ దృష్టి యీ సారి 'బాల్యం' మీద పడటం బాలల అదృష్టం! కృష్ణ ప్రసాద్ లోగడ కవితాసంపుటాలు, లక్షణ గ్రంధాలు, మహాపురుషులు జీవిత విశేషాలు, అవతార పురుషుల అంతర్గత చరిత్రలు, స్తోత్రాలు - ఒకటేమిటి ? చాలా అందించి, అభిమానుల మన్ననలు పొందాడు. కవిగా, లక్షణ కారుడుగా సాహిత్యలోకంలో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏ విషయాన్ని తన రచనాంశంగా తీసుకున్నా దాన్ని అన్ని కోణాల నుండి దర్శించి శోధించి పరిపూర్ణీకరించి అందించటం - కృష్ణ ప్రసాద్ వ్యక్తిత్వ లక్షణం. ఏది పడితే అది ఎలా పడితే అలా వ్రాయడు. దానికి ఒక నిర్దిష్ట ప్రణాళిక ఉంటుంది. దానికి సంబంధించిన పూర్వాపర భావజాలం ఉంటుంది. అందుకే అతని రచన చదివితే ఎన్నో పుస్తకాలు చదివిన అనుభూతి కలుగుతుంది. సరిగ్గా అదే స్థితి యీ రచనకూ ఉంది. 'బాలవికాసిని' లో బాల ప్రపంచం గిర్రున తిరిగి పోయింది.

పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కృష్ణ ప్రసాద్ పౌరాణికంగా, చారిత్రకంగా, సామాజికంగా అనేక మౌలిక విషయాలు ప్రస్తావించాడు. ఆత్మస్థితిని, ఆర్యమర్యాదను పరిరక్షించాడు. ఆదర్శాన్ని వేయి విధాలుగా చూపించాడు. అభ్యుదయ కారక గుణ సంపదని

సందర్భోచితంగా ప్రదర్శించాడు. బాలల్లో విద్యా వినయాలతో క్రమశిక్షణ ఉండాలని వాళ్ళు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధైర్య విశ్వాసాలతో పవిత్రత, సహనం, పట్టుదల కలిగి, తెలివితేటలు పెంచుకుంటూ నీతి నియమాలతో సత్యమార్గాన నడవాలని, ఐక్యమత్య సాధన కోసం స్నేహాన్ని పాటించి, ఓర్పుతో ఉత్సాహంతో, సభ్యతా సంస్కారాలతో, కృతజ్ఞతా పూర్వకమైన ఆరాధనా భావంతో, దేశభక్తితో, భక్తితో రాణించాలని ఆకాంక్షించాడు. ఆ ఆకాంక్షా పరిపూర్తికి తను పొందిన ఆర్తినీవిధంగా అక్షరీకరించాడు. ఈ తపనలో ఒక తపస్సు ఉంది. ఈ అక్షరబింబంలో సువర్ణ భారత ప్రతిబింబం ఉంది.

ఒక పరిపూర్ణ జీవిత మహోన్నత సౌధానికి బాల్యం పునాది. పునాది ఎంత గట్టిగా, బలంగా ఉంటే సౌధం అంత ధృఢంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. చేజేతులా పిల్లల భవిష్యత్తుని పాడుచేసి, దేశం చెడిపోతోందని నెత్తి, నోరూ కొట్టుకోవటం తల్లిదండ్రులకు గాని, గురువులకు గాని మంచిది కాదు. పెద్దల వ్యామోహాలు పిల్లలకు, దేశ సంస్కృతికి శాపాలు కాకూడదు కదా ! నేను నా 'యుగగీత' కావ్యంలో -

తల్లిదండ్రుల నిజరూపమెల్ల చూపు
నిలువుటద్దాలు బిడ్డలే తెలుసుకొనుము!!

అన్నాను. అద్దం అబద్ధం చెప్పదుగదా ! ఆ సత్య స్వరూపావిష్కరణమే ఈ బాలవికాసిని. ఇది బాలశిక్షకాదు, 'పెద్ద' బాల రక్ష.

కృష్ణప్రసాద్‌కు ఆశీరభినందనలు !

హైదరాబాదు,
13-5-2003.

- ఆచార్య తిరుమల

మాతృదేవోభవ ! పితృదేవోభవ !

కృతజ్ఞత

నా అక్షరాలకు 'అక్షరకవచాన్ని' ఇచ్చి ఆశీస్సులందించిన గురువులు

'భారత్ భాషా భూషణ్' డా. ఆచార్యతిరుమల గారికి -

ముఖచిత్రకారిణి నా శ్రీమతి జె. రాజ్యలక్ష్మికి -

ముద్రణ చేసిన విజయలక్ష్మి ప్రింటర్స్, శ్రీ టి. విజయగోపాల్ గారికి -

విశాలహృదయంతో ప్రోత్సహించిన

ఆత్మీయులు శ్రీ బండారు మురళీమోహనరావు గారికి -

అన్ని విధాల సహకరించిన సహృదయులందరికి-

భవదీయ,

కృష్ణ ప్రసాద్.

"బాల వికాసిని"

పిల్లలు దైవస్వరూపులు, సత్య స్వరూపులు, నిర్మల చిత్తులు. 'పిల్లలు, దేవుడు చల్లనివారే, కల్లకపట మెరుగని కరుణామయులే ' అని ఒక కవి వారి పసిడి హృదయాలను దైవ స్వరూపంగా వర్ణించాడు. వారు భావి భారత పౌరులు, భాగ్యవిధాతలు. వారి లలిత హృదయాల్లో సద్గుణజాలాన్ని నాటుకొనునట్లు చేయుట కన్న వారి,గురువుల ప్రథమ కర్తవ్యం. మొక్కలను శ్రద్ధగా, జాగ్రత్తగా పెంచితేనే కృషి ఫలించి మానవాళికి ఉపయోగపడతాయి. అదేవిధంగా విద్యతో బాటు మంచిపద్ధతులను నేర్పాలి. నీతికథలు, మహాత్ములకథలు, పురాణగాథలు మున్నగునవి వారికి తగినరీతిలో బోధపడునట్లు బోధించాలి. అంతేగాక, భగవద్గీత, సుమతీశతకము, వేమన శతకము, దాశరథీ శతకము మున్నగు శతకాలను, ఇంకా మంచి పుస్తకాలను కంఠస్థం చేయించాలి. దీని వలన వారి జ్ఞాపక శక్తి, తెలివితేటలు, భాషాపటిమ, మాతృభాష పై గౌరవము మున్నగు మంచి గుణాలు పెరిగి వారి ఉజ్జ్వల భవిష్యత్తుకి నాంది పలుకుతాయి. చిన్నపిల్లలే భగవద్గీతను సంపూర్ణముగా

అవధానముగా కూడా చేయుట, గణితశాస్త్రము, క్రీడలు, కళలు మున్నగు రంగాల్లో కూడా పెద్దవారి కంటె అసమాన ప్రతిభను లేత వయస్సులోనే కనబరిచి ఆశ్చర్య పరుస్తున్నారు. ఇంకా పుస్తక జ్ఞానముతో బాటు దేశభక్తి, ప్రాపంచిక జ్ఞానము మరి ఇతర
విజ్ఞాన విషయాలను గూర్చి విశదంగా బోధపరచాలి మరియు బోధనతో బాటు ఆచరణ ఆవశ్యకతను తెలియజేసి నెమ్మదిగా ఆచరించునట్లు చేయాలి. అనేక విధాలుగా తీర్చిదిద్దిన వయస్సుతోబాటు వికాసము పెరిగి పరిపూర్ణులౌతారు.
(Man is the perfection of creation).

సారవంతమైన భూమిలో బీజాలు నాటిన అవి మొలకెత్తి మహావృక్షాలౌతాయి. అదే విధంగా లేత మరియు పవిత్ర హృదయాల్లో సద్గుణ బీజాలు నాటిన వారు ఉత్తములుగా ఎదిగి తమ జీవితానికి, సంఘానికి ఉపయోగ పడతారు. ఆదర్శ పౌరులుగా, భారతావని గర్వించునట్లుగా తయారవుతారు. "మొక్కై వంగనిది మ్రానై వంగునా!" బాల్యదశయే సరియైనదశ. బాలల గురించి ఎంతో మంది కవులు, రచయితలు అనేక పుస్తకాలు, కథలు, నాటికలు, కవితలు, గేయాలు మున్నగు ప్రక్రియల్లో బాల

సాహిత్యాన్ని పండించి అందించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు (కరుణశ్రీ) పద్యాలు, కథలు, జీవిత చరిత్రలు, నాటికలు మున్నగునవి షుమారుగా ఏభై బాలల పుస్తకాలను రచించి బాల సాహితీ విజ్ఞాన భాండాగారాన్ని అందించారు. వాటిలో 'లలిత సుగుణజాల తెలుగు బాల' అనే మకుటంతో వ్రాసిన శతకం చాలా ప్రముఖమైనది. ఇందు తల్లిదండ్రుల గూర్చి బాలలకీ విధంగా బోధించారు:

"కష్టపెట్టబోకు కన్నతల్లి మనస్సు
నష్టపెట్టబోకు నాన్న పనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులు
లలిత సుగుణజాల తెలుగుబాల".

అదేవిధంగా వారిని గురించిన లలిత మనోభావము: 'బాలబాలికలు స్వాతంత్ర్య లక్ష్మికి పూలమాలికలు! వారి మనోభావాలు జాతికి జయజయరావాలు! వారి దరహాసం సరస్వతీ సముల్లాసం! సన్నజాజి తీగల వంటి చిన్నపిల్లల ఊహలు విశ్వకళ్యాణానికి పెండ్లి పందిళ్లు కప్పుతాయి. జాతీయ వికాసానికి పూలదోసిళ్లు ఎత్తుతాయి. పసిపిల్లల నవ్వులన్నా పారిజాతం పువ్వులన్నా నాకు చాలా ఇష్టం.' మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తి,

దైవభక్తి, సత్యము, ధర్మము, శాంతి, ప్రేమ, అహింస మున్నగు మానవతా విలువల ప్రబోధంతో చిన్నారుల మనోభావాలు ప్రభావితం కావాలన్నది వారి ఆకాంక్ష.

'నవయుగ భారత బాలలం చిరునవ్వుల

పువ్వుల మాలలం

నవచైతన్యం నాట్యంచేసే నవీన నర్తనశాలలం'

అంటూ చైతన్యవంతంగా వారి హృదయాలకు హత్తుకొనేటట్లు గేయాలు వ్రాసారు.

కటిక కసాయి వాళ్లను, దురాత్ములను మానవులుగా మార్చిన పిల్లలున్నారు. ఎన్నో అద్భుతాలు చేసినవారున్నారు. మన ప్రియతమ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే చాలా ఇష్టం. అందుకే వారి జన్మదినాన్ని 'బాలల దినోత్సవం'గా (Children's day - 14th November) పిల్లలకు అంకితం ఇయ్యబడింది.

భక్తి, ఆధ్యాత్మిక రంగాల్లో కూడా పరిపూర్ణులైన బాల భక్తులూ ఉన్నారు. ఉదా:- మార్కండేయుడు, ధ్రువుడు, ప్రహ్లాదుడు మున్నగు వారు. ఇలా ఎంతైనా వ్రాయ వచ్చును.

ఇక ప్రస్తుతానికివస్తే వారి వికాసానికి క్రమశిక్షణ మున్నగు మంచి విషయాల సమాహారమే విద్యగా

పరిగణించబడుతుంది. దానికి తల్లిదండ్రులు ప్రారంభకులైనప్పటికీ ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనది. ఆ ముగ్గురి సంబంధం ముక్కోణ సంబంధం లాంటిది. పిల్లలను వారిరువురు పరిరక్షిస్తుంటారు. అందుకే 'A good teacher teaches, a better teacher explains, a best teacher inspires' అని చెబుతారు. కాన గురువులు పిల్లలను ప్రభావితులను జేసి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి. ముందుగా విద్య గురించి :

గీ॥ విద్యయే గౌరవపథంబు, విద్యధనము
విద్యయే కీర్తి నిలయంబు, విద్యసుఖము
విద్యయే జ్ఞానదీపంబు, విద్యకంటె
నుత్తమోత్తమమైన దేమున్నదింక

- శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు.

విద్య సరస్వతీస్వరూపము, శీలం, ధైర్యం, ఆత్మవిశ్వాసం, సర్వతోముఖాభివృద్ధిని కలుగ జేస్తుంది. నాగరికతను నేర్పుతుంది. గురువు యెడ వినయ విధేయతలు కలిగియున్ననే విద్య అబ్బుతుంది. 'విద్య వినయ ప్రదాతి', 'విద్యా దదాతి వినయం' - వినయ విధేయతలను కలుగజేయునది విద్య. ఇంకా సహనం, మాటసంస్కారం మున్నగు సుగుణాలను ప్రసాదిస్తుంది.

విద్య గుప్తధనం. విద్యా వాయువు సోకిన మనిషి హిమాలయమంత ఎత్తుకు ఎదుగుతాడు. 'నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే' - లోకంలో విద్యకు మించిన గొప్పది ఏదియు లేదు. కాబట్టి అట్టి విద్యను అర్థించువాడే విద్యార్థి: 'విద్యా అర్థయతీతి విద్యార్థి', విద్య వలన కలుగు ప్రయోజనాలు ఆకాశంలోని నక్షత్రాల్లా, ఎనలేనివి. పిల్లలు తెలుసుకుని ఆచరించవలసినవి.ఈ విధంగా ప్రస్తావించబడినవి.

క్రమశిక్షణ: అన్నిటికి మూలమై అలవరచుకొనవలసిన ప్రథమ మంచి పద్ధతి, లక్షణము, ఏ పనినైనను క్రమబద్ధంగాసమయాన్ని పాటిస్తూ నియమిత కాలంలో చాకచక్యంగా నైపుణ్యాన్ని, సమర్థతను కలబోసి చేయుటను 'క్రమశిక్షణ' (Discipline) యని అనవచ్చును. సమయం దీనికి ప్రాణంలాంటిది. దినచర్య అనగా రోజూ చేయు పనులను వ్రాసుకుని సమయానుగుణంగా వాటిని ఆచరించాలి. అనగా పెందలకడ లేచిన దగ్గర నుంచి రాత్రి పరుండు వరకు చేసిన పనులను పరుండబోవునపుడువిమర్శించు కొని తప్పులున్న సరిదిద్దుకొనవలెను. తప్పులు చేయుట మానవ సహజం. వాటిని దిద్దుకొని మరల చేయ కుండుట గొప్పసుగుణం. ఆవిధంగా చేసిన క్రమంగా పొరపాట్లు చేయుట తగ్గుతుంది.

పుస్తకాలను క్రమ పద్ధతిలో సర్దుకొనుట, చదివిన తర్వాత మరల యంధా స్థానమున నుంచుట,ఇతరుల పుస్తకాలను గాని, వస్తువులనుగాని తీసుకొన్న యెడల పని పూర్తిఅయిన తర్వాత ఆలసింవక వెంటనే తిరిగి ఇచ్చివేయుట, సమాధానమీయవలసివచ్చినపుడు వెంటనే తిరిగి ఇచ్చుట, ఇతరుల వస్తువులనాశింప కుండుట మున్నగు విషయాలు క్రమశిక్షణ క్రిందకు వచ్చును. పేరులోనే క్రమంగా శిక్షణనిచ్చుట యని గలదు. అనగా మనస్సును అదుపులో నుంచుకొనుట, ఎలాంటి సమస్యనైనను సులభంగా పరిష్కరించుకొన గలుగుతారు. విజయానికి నాంది పలుకుతుంది.

గాంధీజీ ఆశ్రమంలో ఉన్నపుడు ఒకసారి భోజనానికి పోవుటకు కొద్దిగా ఆలస్యముకాగా బయట నుంచొని తన శిక్షను తానే విధించుకొన్నారు. ఆదర్శమనగా ఇదియేగదా!

క్రమశిక్షణ ఏమాత్రం కొరవడినా అనేక చిక్కులు, సమస్యలు ఎదురవుతాయి. తర్వాత పశ్చాత్తాప పడినను ఏమాత్రము ప్రయోజనముండక పోవచ్చును.

'Ignorance and lack of discipline are the causes of man's troubles' - Kautilya' ప్రారంభంలో కష్టమనిపించినా క్రమంగా సరళమవుతుంది. ఇంటి నుంచి దేశం వరకు తన ప్రాముఖ్యాన్ని గుర్తు చేస్తుంది. జ్ఞాపక శక్తిని పెంచుతుంది. వ్యక్తిత్వాన్ని, శీలాన్ని పెంచుతుంది. దీనిని విస్మరించినా, నిరసించినా ఆత్మహత్యతో సమానం. 'Disregard of law of discipline and restraint is sucide - Gandhiji' అమితోత్సాహం, ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఓర్పు, పట్టుదల, ఆశావాదము మున్నగు సద్గుణాలు అలవడతాయి. అనంత శక్తినిచ్చి ప్రతి విద్యార్థినీ ఆదర్శపౌరుడిగా తయారుచేస్తుందన్నది సత్యం!

క్రమశిక్షణ నూరు అంకెలాంటిది. అందులో అన్ని సద్గుణాలున్నాయి! సమయానిది, క్రమశిక్షణది విడదీయని అనుబంధం. శ్రీకృష్ణుడు కాలమే తానై జగత్తునంతటినీ నడిపిస్తున్నానని భగవద్గీతలో చెప్పియున్నాడు. కాలం అంత గొప్పది.

<u>సమయం</u>: కాలాన్ని సద్వినియోగం చేసుకొన్నవారు చరితార్థులు, మహనీయులు, ఆదర్శపురుషులు ఏమాత్రము వృధా చేయకూడదు.'Never Play with

time' కాబట్టి రేపటి పనిని ఈ రోజు, ఈ రోజు పనిని ఇపుడే చేయవలెను.'Don't put off to tomorrow what you can do today' సమయంలో చేసిన పనివలన కలిగే ప్రయోజనం, ఆనందం వర్ణనాతీతం.

రైతుకూడా సరియైనసమయంలోనే సాగుచేసి వ్యవసాయం చేస్తేనే పంటలు బాగా పండుతాయి. లేత వయసులోనే 'గాయత్రి' మంత్రానికి అర్హత కలిగించు ఉపనయనం జరిగితేనే ముచ్చటగా ఉంటుంది. 'నమంత్రాః గాయత్రీః పరం నమాతుః పరదైవతమ్' : గాయత్రిని మించిన మంత్రం, తల్లిని మించిన దైవం లేదు. గాయత్రి బుద్ధికి దేవత యగుటచే బుద్ధి నక్రమంగా వికసిస్తుంది. చేయవలసిన మంచిపనులను వాయిదా వేయక వెంటనే చేయాలి. చెడును కూడా పూర్తిగా వెంటనే వదిలి వేయాలి. వేళకు ఆహారం, ఔషధం పడితేనే ఆరోగ్యం. కాలం చిన్నది, శక్తివంతమైనది. దానిని ఎవరు ఎదిరించి నిలువలేరు. ఎలుకలా జీవితాన్ని మ్రింగుతుంది.

గాంధీగారి గురువు శ్రీ గోపాలకృష్ణగోఖలేగారు ఒక్క నిముషమైనా వృధా చేసెడివారు కాదుట.వారి

గురించి గాంధీజీ ఇలా అన్నారు: 'To see Gokhale at work was as much a joy as education. He never wasted a minute.' చదువు, ఆట, నిద్రలను వాటి సమయానుకూలంగా పాటించాలి. ప్రముఖ ఇంజనీరు డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వీటిని పాటించి నిండు నూరేళ్లు నిండు జీవితాన్ని ఆరోగ్యవంతంగా గడిపాడు. ఆయన ఇంజనీరు రంగానికి చేసిన ప్రముఖ సేవకు గుర్తింపుగా భారతప్రభుత్వం 'భారత రత్న' అను విశిష్ట బిరుదునిచ్చి తన్నుతాను గౌరవించుకున్నది. ఆ బిరుదు పొందిన ఏకైక ఇంజనీరు. ఒక విధంగా చెప్పాలంటే అసిధారా వ్రతంగా ఆయన పాటించిన నియమాలు, పద్ధతులు, క్రమబద్ధ జీవితం అందర్నీ ఆకర్షించాయి.

బద్ధకం, సోమరితనం దీనికి శత్రువులు. కాలం, క్రమశిక్షణ పాలు, నీరులా విడదీయరానివి. ఒకవిధంగా క్రమశిక్షణ అంటే సమయపాలన యనవచ్చును. 'Time and Tide wait for none' - Tagore. కాలం మనవెనక పరుగెత్తునంత తీవ్రంగా కాలాన్నిపాటించాలి. ధైర్యవిశ్వాసాలు క్రమంగా అలవడతాయి.

<u>ధైర్యవిశ్వాసాలు</u> : ధైర్యవిశ్వాసాలు జంట కవులు, కవలపిల్లలు. ముందుగా నీ మీద అనగా ఎవరి

విశ్వాసం వారికి వారి యందుండాలి. ధైర్యం కలిగి యున్న ఏ పనినైనను సాధించగలనుయన్న విశ్వాసం పెరుగుతుంది. ధైర్యం చీకటిలో వెలుగును చూచు పక్షిలాంటిది. అడుగడుగున సంశయాలు, అపనమ్మకాలున్న యెడల కలిగేవి అపజయాలే! వినాశాలే!- 'సంశయాత్మకా వినశ్యతి' - గీత. కాబట్టి ఏపనినైనను ధైర్యవిశ్వాసాలతో చేసిన విజయం లభ్యం! విద్యార్థులూ! మీరు ప్రథమ శ్రేణిలో కృతార్థులయ్యేది తథ్యం! అందుకే 'ధైర్యే సాహసే లక్ష్మీ' అంటారు. అష్టలక్ష్ములలో ముఖ్యమైన ధైర్యలక్ష్మిని మిగిలిన లక్ష్ములు అనుసరించి ఉంటాయి.

నమ్మకము పువ్వులాగా సున్నితంగా వుంటే చిన్న సమస్యలకే చెదిరిపోతుంది. అదే హిమాలయమంత ధృడంగా వున్న చలించక నిశ్చలంగా సులభంగా పరిష్కరించు కొనగలుగుతారు. జయాపజయాల తట్టుకొను శక్తినిస్తుంది. నిరాశ, నిస్పృహాలకు తావీయదు. అందుకే పిల్లలకు వీరగాథలు, చరిత్రలు బోధించి ధైర్యాన్ని కలిగించాలి. మహిళలు కూడా అనేక రంగాల్లో మగవారికి దీటుగాను, ఎక్కువగాను నిలుస్తున్నారు. ఉదా:- ఝాన్సీ లక్ష్మి బాయ్, రాణీ రుద్రమ

దేవి, దుర్గా బాయ్ దేశ్‌ముఖ్, ఇందిరాగాంధీ మున్నగు వారు. భయమే ఒక శాపం, ఒక శత్రువు. 'Fear of danger is itself more dangerous than danger. Fear is the greatest sin and enemy'

- Russell.

ధైర్యవిశ్వాసాలను వజ్రసంకల్పంతో ఎట్టి సంకోచాలు లేక పని సాధించేదాకా వీడరాదు. ఉన్నతాశయ సాధనమే లక్ష్యంకావాలి.సమఉజ్జీలతోనే ధైర్యంగా పరీక్షలనెదుర్కొనాలి. ముందుకు సాగాలి.'జయమ్ము నిశ్చయమ్మురా, భయమ్ము లేదురా, జంకుగొంకు లేక ముందు సాగిపొమ్మురా!' యని ఒక కవి నిరాశలో ధైర్యాన్ని నూరిపోసాడు. కాబట్టి నీచమైన వాటిని కోరగూడదు. 'Aim at the lion and miss it rather than hunt a jackal and catch it'

- English Proverb.

అదే మన పెద్దవారు " కొడితే ఏనుగు కుంభాస్థలాన్నే కొట్టాలి" అని అంటారు.

'ధీరానాం భావః ధైర్యమ్' - గట్టి సంకల్పమే విజయానికి మూలం. ఎన్ని ఆటంకాలనైనా ఎదుర్కొను ధైర్యాన్నిచ్చి అసామాన్యుడిగా తయారు చేస్తుంది. అందుకే పిల్లలూ! చదువులో కూడా మొండి ధైర్యము ఉండాలి. పట్టుదల కూడా తోడైన ఇక చెప్పేదేమున్నది!

పట్టుదల : ఏపనికైనా ముఖ్యమైనవి మూడు'P' లు.
1. Putrity - పవిత్రత 2. Patience - సహనము
3. Perseverance-పట్టుదల.ఇవి విజయసోపానాలు.
పట్టుపట్టరాదు. పట్టిన పట్టు విడవరాదు. అది ధీర లక్షణం. భగీరథ ప్రయత్నం, విక్రమార్కుడి పట్టుదల ఆదర్శం కావాలి. శారీరక వికలాంగులు విద్య, క్రీడ, కళలు మున్నగు రంగాల్లో సాధిస్తున్న విజయాలు మానసిక వికలాంగులు కాగూడదని నిరూపిస్తున్నాయి. వారి మనోశక్తి అభినందింవదగినది. వారిని ప్రోత్సహించి చేయూత నివ్వాలి.

భగీరథుడు దివి నుండి భువికి గంగను తీసుకొచ్చి తన పట్టుదలకు 'భగీరథ ప్రయత్నం'అను సార్ధకనామాన్ని సాధించాడు. అలా సాధించే పట్టుదల గల వారిని భగీరథునిలా ఉత్తములనిపిస్తారు. అపర భగీరథుడు అని పిలుస్తారు. గాంధీగారు స్వాతంత్ర్యోద్యమంలో వాడిన సాధనమిదే. సైన్సు రంగంలో సర్ సి.వి. రామన్, జగదీష్ చంద్రబోస్ మున్నగువారు ఇలా ఎందరినో పేర్కొనవచ్చును.

ఒక అంధురాలు మధురైలో డాక్టరుగా గ్రామ ప్రజలకు తన సేవ నందించి తరిస్తున్నది. ఆరేళ్లపాప

ఈత పోటీలో గెలిచి 'పిట్ట కొంచెం కూత ఘనం' అన్న సామెతను 'పిట్ట కొంచెం ఈత ఘనం' గా మార్చివేసినది. పోలియోవ్యాధికి గురైన ఒక బాలుడు జాతీయక్రీడల్లో పాల్గొని ఒలింపిక్స్‌కి కూడా ప్రయత్నం చేశాడు. జోధ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక వికలాంగురాలు 'రాజకీయ శాస్త్రం'లో పట్టాను పొంది ఆ యూనివర్శిటీ సెనేటమెంబర్‌గా ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎన్నుకోబడింది. ఆమె సిద్ధాంతవ్యాసం కాలేజీ వారికి ఒక పాఠ్యాంశంగా ఎన్నుకోబడింది. 'If the spirit is willing, the flesh however weak, it can overcome all odds.'- సామెత. ఒక అంధురాలు పట్టుదలతో ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందినట్లు వెలుగులోకి వచ్చినది. అంతేగాక బ్రైలి లిపిలో ఇంగ్లీషు లీడరుగా పనిచేస్తున్నది. ఇది చాలా గర్వించదగ్గ విషయం. కాబట్టి గట్టి మనో నిశ్చయం కావాలి. అందుకే పెద్దలంటారు 'కృషితో నాస్తి దుర్భిక్షమ్!' గట్టి కృషి (పట్టుదల) వుంటే మీరు సాధించలేనిదేమున్నది! నైపుణ్యం, సమర్థత, విజ్ఞత, తెలివిని కూడా జత చేసిన పట్టుదలకు సార్థకత చేకూరుతుంది.

తెలివి : తెలివిని ఇదియని నిర్వచించుట కష్టమే. కాని, ఏ పనినైనను చాకచక్యంగా, నిపుణతతో సామర్థ్యంగా ప్రశంస పొందు విధంగా చేయుటను 'తెలివి'యని యనవచ్చును. తెలివిగలవారు తానొవ్వక ఇతరులనూ నొప్పించక ధన్యులవుతారు. చదువులో తమ తెలివి తేటలను ప్రదర్శించిన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులంటారు.

అందరూ తెలివిగలవారే. ఎవరి తెలివి వారికుంటుంది. కాకపోతే పోలిక వచ్చినప్పుడు మాత్రమే ఎక్కువ తక్కువలు కనిపిస్తాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క విషయంలో తెలివిగలవారై యుంటారు. అన్నిటిలోను సమానంగా ఉండదు గదా! దానికి నిరాశ, నిస్పృహ చెందవలసినపని లేదు. కాకపోతే ఆ లోటును భర్తీ చేసుకునే ప్రయత్నం చేయాలి. ఆసక్తి, నైపుణ్యం కలిగిన విషయాలలో అభివృద్ధి చెందాలి. అభినివేశమున్న విషయాలను కూడా తెలిసినవారి ద్వారా తెలుసుకోవాలి. అంతేగాని అతితెలివికి పోయి అన్నీ తెలుసునని అనవసరంగా జోక్యం చేసుకొని 'Jack of all is a master of none' అని తెలివితక్కువ వానిగా అవమానం పొందకూడదు. వరదనీరు దేనికి పనికిరాక వ్యర్థమగుట లేదా! కాబట్టి ఉన్న తెలివిని తెలివిగా ఉపయోగించుకొనుటయే 'తెలివి'.

ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించి అర్థం చేసుకోవాలి. అప్పుడు ఉన్న తెలివి రాణిస్తుంది. సద్విమర్శనా దృష్టిని పెంచుకోవాలి. అది జ్ఞాననేత్రంలా ఉపయోగిస్తూ వయసుతోబాటు పెరుగుతుంది.

తెలివి గల వారికే సత్కారాలు. లేని వారికి ఛీత్కారాలు. తెలివితో అందరితో సఖ్యతను పెంచుకోవాలి. సోమరి వాణ్ణి తెలివి లేని మూర్ఖుడు అంటారు. మేధస్సుతో అందరిని మెప్పించి యశస్సును గడించాలి. 'మేధస్సు యశస్సుకి ఉషస్సు'. అగ్గిపెట్టెలో చీరపెట్టి ఎలిజబెత్‌రాణికి బహుమానంగా పంపారన్నది పాత విషయం. కాని అంతకన్న అద్భుతమైన మేధస్సుకి సంబంధించిన విషయం ఈ మధ్యన వెలుగులోకి వచ్చింది. కారులో పెట్టెతో ప్రయాణం చేయుట అతి సాధారణ అంశం. కాని పెట్టెలో కారును పెట్టిన సాంకేతిక జ్ఞానం చాలా అద్భుత సంఘటన. మానవుడి మేధస్సు రోజురోజుకి అంతబాగా వృద్ధి చెందుతున్నది. కాబట్టి తెలివిని పెంచుకొని మేధస్సును సద్వినియోగం చేయాలి. బాలలూ! ఆవిధంగా వినాశానికి గాక అభివృద్ధికే వినియోగించాలి.

తెలివి లేని వారిని గేలిచేయక సహాయము అందించాలి. తెలివి ఒకరి సొత్తు కాదు. దేవుడిచ్చిన

వరం. దానికి భగవంతుని యెడల విశ్వాసపాత్రులై భక్తి కలిగియుండాలి. తెలివిని బుద్ధియనిగూడా అనవచ్చును. అందుకే తెలివిగా మసలుకొను వారిని బుద్ధిమంతుడంటారు. కాబట్టి బుద్ధి కలిగి తెలివి తేటలు పెంచుకొని విద్యలో రాణించి బుద్ధి మంతులు అనిపించుకోవాలి. ఈ ప్రజ్ఞాపాటవాలతో బాటు నీతినిజాయితీలతో వ్యవహరించిన మీ విలువ పెరిగి వాటికి వన్నె అబ్బుతుంది.కాబట్టి సత్యం, నీతి నిజాయితీలను ప్రాథమికగుణాలుగా అలవరచుకోవాలి.

<u>సత్యం, నీతినిజాయితి</u> : 'సత్యంన్నాస్తి పరోధర్మః' : సత్యాన్ని మించిన వేరు ధర్మము లేదు. అన్ని ధర్మాలకు మూలం. సత్యమే దైవం. దైవమే సత్యం. సత్యహరిశ్చంద్రునిలా ప్రాణం పోయినా నిజాన్నే పలకాలి. అందుకే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. అన్నిటి కన్నా సులభమైనది వాగ్దానాలిచ్చుట. నిలబెట్టుకొనుటయే అతికష్టమైనది. అందుకే ఒక సత్యవాక్కు చాలా శక్తి వంతమైనది. సత్యాన్ని పలికేవారు గౌరవింపబడతారు. గాంధీగారు 'హరిశ్చంద్ర' నాటకాన్ని చిన్నతనంలో చూసి ప్రభావితులై సత్యాన్ని దైవంగా భావించి సత్యాన్నే పలికారు.

సత్యధర్మాలు రెండునేత్రాలు. సత్యాన్ని పలుకుతూ ఎవరి ధర్మాన్ని వారు నిర్వహించాలి. 'రామో విగ్రహవాన్ ధర్మస్య' : ధర్మ మూర్తి శ్రీరాముడు ఆదర్శం. 'సత్యం వద ధర్మం చర సత్యాన్న ప్రమాదితవ్యం'. ధర్మాన్న ప్రమాదితవ్యం. ఇవి సక్రమ మార్గాన నడిపిస్తాయి, జయిస్తాయి. 'సత్యమేవ జయతే ధర్మమేవ జయతే!'

ఎంత జ్ఞానియైనా, పండితుడైనా నీతినిజాయితీ లేకున్న శవంతో సమానం. 'Morality is the way of life' - T.S.Eliot. శీలమే అలంకారం కాన శీల నిర్మాణానికి ఇది పునాది. ఏసద్గుణమైనా అంతర్లీనంగా వుండి సమయం వచ్చినప్పుడు ప్రకటితమవుతాయి.

'Knowledge without character is a powerful sin'- Gandhi.గాంధీగారు సత్ప్రవర్తనకు ప్రాముఖ్యమిచ్చారు. కొంతమంది మాటలు కోటగోడలు దాటుతాయి. కాని చేతలు పిట్టగోడలు కూడా దాటవు. అటువంటివారిని నమ్మకూడదు. చైనా దేశంలో అటువంటి వారిని కఠినంగా శిక్షిస్తారు. వారి ఈ సామెత ప్రముఖమైనది. 'A person who talks by the yard and does by an inch must be dealt with punishment.'

వాటి వలన హృదయాలు చాలా నిర్మలంగా

ఉంటాయి. ఐక్యత లేక సమతాభావాన్నే కోరతాయి. పవిత్రత గూర్చి వివేకానందుడిలా అన్నారు : 'If you are pure, you are not at all poor.'

ఐక్యత (సమభావము) : భిన్నత్వంలో ఏకత్వం దీని ప్రధాన సూత్రం. జాతీయ సమైక్యతకు ప్రధానాంశం. అయిదు వేళ్లు కలిపితే పిడికిలి అవుతుంది. అన్నిటికంటే బలమైన ఆయుధం. ఎన్నో శక్తులు ఇమిడియుంటాయి. కరాటే మొదలగు మార్షల్ విద్యల్లో ఉపయోగిస్తారు. ఆత్మరక్షణకు నేటి ప్రధానాయుధం.

విభిన్న రంగుల కలయికతో ఒక మంచి చిత్రం ఏర్పడుతుంది. విభిన్న భాషలు, సంస్కృతులు కలిగిన రాష్ట్రాల సమ్మేళనమే మన భారతదేశం. విభిన్న ఆచారాలు, వ్యవహారాలు, మతాలు మున్నగు వాటి కలయికయే నిజమైన ఐక్యత. పూర్వంలో ఉమ్మడి కుటుంబాలకు ప్రాధాన్నమిచ్చేవారు. వారి ఉద్దేశ్యం 'కలసి వుంటేనే కలదు సుఖం!'

గడ్డిపరకలైనప్పటికినీ ఒక గట్టి తాడుగా వాటిని కలిపిన ఏనుగును బంధించ గలుగుతుంది. వలలో చిక్కుకున్న పావురాలు కలిసికట్టుగా ఎగిరిపోయి వేటగాడికి గుణపాఠం నేర్పుతాయి. అయిదుగురు అన్నదమ్ములు తండ్రి ఆదేశంపై కట్టెల మోపును విరగ్గొట్ట

లేక పోతారు. కాని విడి కట్టెలను సులభంగా, త్వరగా విరగగొట్టగల్గుతారు.

ఆవిధంగా ఆ తండ్రి తాను చనిపోతూ తన పిల్లలను ఐక్యతతో కలిసి ఉండమని బోధిస్తాడు. మన దేశ స్వాతంత్ర్య సిద్ధికి ఇదే మూల సూత్రం. ఇక్కడ విరోధానికి, పోరాటానికి తావు లేదు. ఒక్క స్నేహానికి తప్ప. కాబట్టి పిల్లలు ఐక్యతతో కలిసి మెలసి ఉండాలి.

<u>స్నేహం (చెలిమి)</u> :Love ever but hurt never– శ్రీ సత్య సాయిబాబా. కాబట్టి అందరినీ ప్రేమించుట నేర్చుకోవాలి. కనీసం ద్వేషింపగూడదు. మధురమైన మంచిమాటయే మైత్రిని అనగా స్నేహాన్ని కలిగించి స్థిరపరుస్తుంది. స్నేహానికైనా, విరోధానికైనా ఒక్క మాటయే మూలకారణం. ప్రియ వక్తృత్వం, పాండిత్యం, దాతృత్వం సహజంగా అబ్బవలసిన గుణాలని ఆర్యవాక్యం. కాబట్టి అందరితోనూ చాలా సున్నితంగా ప్రియవచనాలే పలకాలి. పువ్వును చూసినా, పసిపాప బోసినవ్వును చూసినా ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. మాట అంత హాయిగాను ఉండాలి. దానితో ఒక రకమైన స్నేహానుభూతి కలుగుతుంది. అందులో అంతటి నిష్కల్మషము, నిస్వార్థము ఉండాలి.

మంచి మిత్రులెవరని గాంధీజీని అడిగినపుడు 'Good books are my friends' అని సమాధానమిచ్చారు. మంచి మిత్రులతోనే స్నేహం చేయాలి. గాంధీజీ చెప్పినట్లు మంచి మిత్రుల్లా మేలు చేయు మంచి పుస్తకాలను కూడా చదవాలి. ఎట్టి పరిస్థితుల్లోను దుష్టసహవాసం చేయగూడదు. దాని వలన చెదపురుగుల్లా మీ భవిష్యత్తును తినివేస్తారు.

పరోపకారం మంచి మిత్రుని లక్షణం : 'A friend in need is a friend in deed'. ఆపదలో ఆదుకొనే వాడే నిజమైన మిత్రుడు. ఉ : దుర్యోధన కర్ణుల మైత్రి, కుచేలుడు శ్రీ కృష్ణుల స్నేహము. కర్పూరం తాను కాలుతూ పరిమళాన్నిస్తుంది. కొవ్వొత్తి తాను కాలుతూ వెలుగునిస్తుంది. సూర్యుడు ఎండను, చంద్రుడు వెన్నెలను, మేఘం వర్షాన్ని ప్రతిఫలాన్ని ఆశింపక నిస్వార్థంగా మనకు సహాయం చేస్తున్నాయి. ఆవిధంగా నిస్వార్థ త్యాగబుద్ధులు స్నేహానికి మెరుగులు దిద్దుతాయి. గురజాడ వారు 'సొంత లాభం కొంత మానుకొని పరులమేలు తల పెట్టవోయ్' అన్నారు.

ఇష్టం లేకున్న స్నేహం మానినా ఫరవాలేదు. కాని చెడు చేయాలను తలంపు కూడా పనికిరాదు. జాగ్రత్తగా ఆలోచించి మంచి స్నేహం చేయాలి.

చెడ్డవారికి దూరంగా ఉండాలి. ఎంతో నెమ్మదిగా ఓర్పుతో తెలివిగా స్నేహం చేయండి పిల్లలూ!

<u>ఓర్పు</u> : సహనంతో సాధించలేనిది లేదు. చీమలు ఎంతో ఓర్పుతో తమ ఆహారాన్ని కూడ బెట్టుకొంటాయి. ఎట్టి పరిస్థితులలోను విసుగు, నిరాశలకు తావీయకూడదు. అపుడు ఎంతటి కఠిన సమస్యనైనా పరిష్కరించుకోగలుగుతారు. మనిషి ఆశాజీవి కాబట్టి ఆశతోనే ముందుకు సాగాలి. ఒక యజమాని తన ఇద్దరి నౌకర్ల సహనాన్ని పరీక్షించుటకు బావిలోని నీటిని ఒక చుక్క కూడా మిగలకుండా తోడమన్నాడు. ఒక నౌకరు కొద్దిసేపటికే విసుగుచెంది విరమించు కున్నాడు. రెండవ నౌకరు ఓపికతో చివరి దాకా ఆ నీటిని చుక్క కూడా మిగల్చక బావిలోని నీటిని తోడివేసాడు. అందులో చివరకు లంకె బిందెలు దొరకగా నిజాయితీతో యజమానికి ఇచ్చాడు. యజమాని మెచ్చుకొని నీవు సుఖంగా నౌకరు వృత్తి మాని జీవితాన్ని గడుపుకొనుమని అతనికే ఆ బిందెలు ఇచ్చివేసాడు. అప్పటినుంచి దరిద్రాన్ని తోడి వేసినట్లుగా ధనవంతుడై సుఖమయ జీవితాన్ని గడిపాడు. 'కష్టేఫలీ!'.

రైతు కూడా బంజరు భూమినైనా ఓర్పుతో కష్టించి బంగారు భూమిగా మార్చి పంటలు పండిస్తాడు. కాబట్టి

విద్యార్థులు కూడా ఓర్పుతో కష్టపడి చదివి విజయాలు సాధించి ఉజ్జ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి. ఆ ఉత్సాహాన్ని ఎప్పటికీ వీడకూడదు.

<u>ఉత్సాహం (ఆశావాదము)</u>: ఉత్సాహాన్ని మిత్రుడుగాను, నిరుత్సాహము లేక నిరాశను శత్రువులా భావించాలి. ఎంత తెలివి, ప్రజ్ఞ ఉన్నా ప్రయత్నాన్ని నిరుత్సాహం నీరు కారుస్తుంది. ఉత్సాహంతో ప్రతికూల పరిస్థితులనైనను అనుకూలం చేసుకొని అనుకున్నది సాధించవచ్చును. ఉత్సాహం సాహసాలను చేయిస్తుందనుటలో ఆశ్చర్యమేమిలేదు.

ఉత్సాహంతో ఆశాభావం ఉదయించి స్థిర పడుతుంది. చీకటిలోను వెలుగే కనిపిస్తుంది. విద్యుద్దీపాలకు అలవాటుపడిన నేటి పిల్లలు వాటి అంతరాయానికి చింతింపక క్రొవ్వొత్తిని వెలుగించు కొని ఆవెలుగులో కాని వేరే ఏర్పాటు చేసుకొనియైనను చదువును ఆపక కొనసాగించాలి.ఒక కొడుకు ఇంటిని దీపాల వెలుగుతో ఇంటికి శోభను, తన తండ్రికి ఆనందశోభను కలిగిస్తాడు. ఆనందానికి, తృప్తికి మించిన సంపద లేదు. ఉత్సాహంతో నిద్రాణమైయున్న తెలివి తేటలు, శక్తి సామర్థ్యాలు బహిర్గతమవుతాయి.

ఇతరుల గెలుపును ఈర్ష్య పడక క్రీడాస్ఫూర్తితో వారిని అభినందించిన నీ విజయాన్ని అవతలి వారు కూడా గుర్తిస్తారు. గెలుపు ఓటమిలను ఒకే స్ఫూర్తితో తీసుకోవాలి. దీనినే 'క్రీడా స్ఫూర్తి' అంటారు. విశాల దృక్పథం అలవడుతుంది.

పిల్లలకు పోటీల ద్వారా గెలిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులనిచ్చి వారితెలివితేటలను ప్రోత్సహించి క్రీడాస్ఫూర్తిని పెంచాలి. దీనివలన పోటీల నెదుర్కొనే శక్తి, ఆత్మస్థైర్యం పెరుగుతాయి. ఎల్లపుడు ఆనందోత్సాహంతో మెలుగుతూ అభివృద్ధి చెందుతారు. "By being always pleasant and smiling takes you to God nearer than any prayer can" -- వివేకానంద. ఆనందమే దేవుడని 'ఆనందోబ్రహ్మ' అని అన్నారు. అంతటి ఉన్నత సంస్కారాన్ని పెంచుతుంది.

<u>సభ్యత, సంస్కారం</u>: ఎంతటి విద్యావంతులైనా సభ్యత, సంస్కారాలు లేకున్న సమాజం గౌరవించదు. చదువు లేకున్నా సంస్కారముండాలంటారు. చదువుకి సంస్కారంతోడైతేనే బంగారానికి తావిఅబ్బినట్లు. అందుకే చదువు సంస్కారం అనే ద్వంద్వ సమాసంగా వాడతారు. సంస్కార హీనుణ్ణి పశువుగా భావిస్తారు.

అంతటి ప్రాముఖ్యతను కలిగియున్నది. మాట చేతను, చేత ద్వారాను, మరే విధంగానూ ఎవరినీ అగౌరవ పరచకూడదు. నేనే విద్యావంతుణ్ణి అన్న అహంకారంతో అవతలి వారిని అవమాన పరచకూడదు.మితంగానూ, హితంగాను మాట్లాడాలి. అందుకే వాక్కును 'వాగ్భూషణం' అన్నారు. మౌనం బంగారం లాంటిది. అవసరమైన మేరకే మాట్లాడాలి.

మర్యాదను ముందుగా ఇచ్చి తరువాత పుచ్చుకొనుట సదాచారం. ఆహారం, నిద్ర, భాషణం మున్నగు విషయాల్లోను మితంగా ఉండుట ఒక విధమైన సంస్కారం. సద్గుణాలను అలవరచుకొని ఆచరించుటలో రాజీపడకూడదు. తల్లితండ్రులు, గురువులు, పెద్దలయెడ వినయవిధేయతలను ప్రదర్శించుట మంచి సంస్కారానికి నిదర్శనం. దీని ద్వారా వారి ఆశీస్సులు లభిస్తాయి. అందుకే 'మాతృ దేవోభవ', 'పితృ దేవోభవ', గురుర్దేవోభవ' అని పిల్లలకు వారు దైవ సమానులని మన పెద్దలు బోధిస్తారు. 'The hour of the greatest triumph is the hour of the greatest humiltity' -- saying. వినయ విధేయులతోనే పెద్దవారి మన్ననలను పొంద గలుగుతారు.

ఇతరుల సహాయం పొందినపుడు వారికి కృతజ్ఞతను తెలుపుట మంచి సంస్కారం. చదువు చెప్పించిన తల్లిదండ్రుల యెడ, చెప్పిన గురువుల యెడ కృతజ్ఞతను కలిగియుండాలి.

<u>కృతజ్ఞత</u> : ఒకరు చేసిన సహాయాన్ని గుర్తింపుగా నమ్రత, మర్యాదలతో తమ మనోభావాలను వెలిబుచ్చుటను 'కృతజ్ఞత' యని అనవచ్చును. అపుడు చేసిన వారి ఆనందం అంబరాన్ని అంటుతుంది. బదులుగా సహాయం చేయుట లేదా కనీసం మంచి మాట సహాయాన్నైనా వారి అవసర సమయాల్లో చేయాలి. ఉపకారికే గాక అపకారికీ సహాయం చేయుటలోనే విశేషమున్నది. అది మన మతం యొక్కవిశిష్టత. దాని వలన ఒకోసారి ఎంతటి దుర్మార్గుడైనను మంచిగా మారుటకు అవకాశము గలదు.

అన్నిటికన్నా చేసిన మేలును మరచుట అనగా 'కృతఘ్నత' చాలా పెద్దనేరం. అందుకే ఎంతటి పాపానికైనను ప్రాయశ్చిత్తముగలదు కాని దీనికి మాత్రము లేదని చెబుతారు. కాబట్టి కృతజ్ఞతను తెలియజేయుట మరువగూడదు. ఇది కనీస మానవధర్మం. ఉదా:- కర్ణుడు తనకు రాజ్యాన్నిచ్చి

హోదాను కల్పించినందులకు దుర్యోధనునకు జీవితాంతము అండగా నిలిచాడు. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడు, కటిక దరిద్రుడు కుచేలుడు తనకు గుప్పెడు అటుకులిచ్చినందులకు కుచేలుని దారిద్ర్యాన్ని తొలగించుటకు సంపదను అనుగ్రహించాడు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానాన్నిచ్చిన గురువులకు కృతజ్ఞులై ప్రత్యక్ష దైవాలుగా ఆరాధించాలి. వారి ఆశీస్సులు ఉన్నతస్థితులకు చేరుస్తాయి. ఇది మరువ కూడదు పిల్లలూ!

<u>ఆరాధన</u>: పిల్లలకు చదువు కొనుటయే పని. ఆ చదువును దైవంగా భావించి ఆరాధించాలి. తాను చేయవలసినది. పొందవలసినది ఏమియు లేనప్పటికీ లోకానికోసం కర్మలు చేస్తున్నట్లు అర్జునునకు శ్రీకృష్ణుడు బోధచేసాడు. కాబట్టి ఎవరి విధులను వారు గౌరవభావంతో నిర్వహించాలి. మంచిగా చెప్పులు కుట్టుట చెప్పులు తయారుచేయువానికి ఆరాధనతో సమానం. కాబట్టి ప్రతి పనియూ గౌరవనీయమైనదే. ఎవరిపని వారికి గొప్పది, పూజనీయమైనది. ఎక్కువ తక్కువలు లేవు. నీచమైన పనియని వారిని కించపరచకూడదు. జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు 'పాకీపిల్ల' గూర్చి వారి ప్రాధాన్యతను వివరిస్తూ అద్భుత రచన చేసారు.

ఇతరుల సహాయం పొందినపుడు వారికి కృతజ్ఞతను తెలుపుట మంచి సంస్కారం. చదువు చెప్పించిన తల్లిదండ్రుల యెడ, చెప్పిన గురువుల యెడ కృతజ్ఞతను కలిగియుండాలి.

కృతజ్ఞత : ఒకరు చేసిన సహాయాన్ని గుర్తింపుగా నమ్రత, మర్యాదలతో తమ మనోభావాలను వెలిబుచ్చుటను 'కృతజ్ఞత' యని అనవచ్చును. అపుడు చేసిన వారి ఆనందం అంబరాన్ని అంటుతుంది. బదులుగా సహాయం చేయుట లేదా కనీసం మంచి మాట సహాయాన్నైనా వారి అవసర సమయాల్లో చేయాలి. ఉపకారికే గాక అపకారికీ సహాయం చేయుటలోనే విశేషమున్నది. అది మన మతం యొక్కవిశిష్టత. దాని వలన ఒకోసారి ఎంతటి దుర్మార్గుడైనను మంచిగా మారుటకు అవకాశము గలదు.

అన్నిటికన్నా చేసిన మేలును మరచుట అనగా 'కృతఘ్నత' చాలా పెద్దనేరం. అందుకే ఎంతటి పాపానికైనను ప్రాయశ్చిత్తముగలదు కాని దీనికి మాత్రము లేదని చెబుతారు. కాబట్టి కృతజ్ఞతను తెలియజేయుట మరువగూడదు. ఇది కనీస మానవధర్మం. ఉదా:- కర్ణుడు తనకు రాజ్యాన్నిచ్చి

హోదాను కల్పించినందులకు దుర్యోధనునకు జీవితాంతము అండగా నిలిచాడు. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడు, కటిక దరిద్రుడు కుచేలుడు తనకు గుప్పెడు అటుకులిచ్చినందులకు కుచేలుని దారిద్ర్యాన్ని తొలగించుటకు సంపదను అనుగ్రహించాడు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానాన్నిచ్చిన గురువులకు కృతజ్ఞులై ప్రత్యక్ష దైవాలుగా ఆరాధించాలి. వారి ఆశీస్సులు ఉన్నతస్థితులకు చేరుస్తాయి. ఇది మరువ కూడదు పిల్లలూ!

ఆరాధన: పిల్లలకు చదువు కొనుటయే పని. ఆ చదువును దైవంగా భావించి ఆరాధించాలి. తాను చేయవలసినది. పొందవలసినది ఏమియు లేనప్పటికీ లోకానికోసం కర్మలు చేస్తున్నట్లు అర్జునునకు శ్రీకృష్ణుడు బోధచేసాడు. కాబట్టి ఎవరి విధులను వారు గౌరవభావంతో నిర్వహించాలి. మంచిగా చెప్పులు కుట్టుట చెప్పులు తయారుచేయువానికి ఆరాధనతో సమానం. కాబట్టి ప్రతి పనియూ గౌరవనీయమైనదే. ఎవరిపని వారికి గొప్పది, పూజనీయమైనది. ఎక్కువ తక్కువలు లేవు. నీచమైన పనియని వారిని కించపరచకూడదు. జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు 'పాకీపిల్ల' గూర్చి వారి ప్రాధాన్యతను వివరిస్తూ అద్భుత రచన చేసారు.

ఎవరి పనివారు సక్రమంగా నిర్వహించిన ఫలితమదే లభిస్తుంది. పిల్లలు శ్రద్ధగా అంకిత, భక్తి భావాలతో చదివిన వారి కృషిరాణించి కృతార్థులవుతారు.

దేశభక్తి : 'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' - గురజాడ. కాబట్టి మానవజాతి అభివృద్ధికి చేసిన సేవ దేశ సేవయే. అనగా దేశభక్తి కలిగి దేశాభివృద్ధికి అంకితం కావాలి. కాని, ఈరోజుల్లో చదువు, ఉద్యోగాలకు విదేశీవ్యామోహంతో మాతృదేశాన్ని చివరకు మాతృదేవతనుకూడా మరచి విదేశాలకు వలసపోతున్నారు. విదేశాలకు పోవుట నేరం కాదు గాని తెలివి తేటలను మనదేశాభివృద్ధికే వినియోగించాలి. ఎంతైనా మనపై వారికి బానిస భావమే గదా! కాబట్టి మానసికంగా బానిసలు కాక వ్యక్తిత్వాన్ని పెంచుకోవాలి. శ్రీరాముడు 'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అని తల్లిని, జన్మభూమిని మరువకూడదని దాని ప్రాశస్త్యాన్ని లక్ష్మణుడికి హితబోధ చేస్తాడు. అదేవిధంగా శ్రీకృష్ణుడు కూడా భగవద్గీతలో 'స్వధర్మేనిధనం శ్రేయః' అని పరధర్మము గొప్పదైనా గుణ రహితమైనను స్వధర్మమే గొప్పదని అర్జునుడికి బోధచేసెను.

స్వాతంత్ర్యం తరువాత కూడా ఎంతో మంది మహానుభావులు తమ రంగాల్లో విదేశీవ్యామోహులు కాక మనదేశాభివృద్ధికి సేవ చేసినవారున్నారు. కాబట్టి బాలలూ! విద్యనశ్రద్ధ చేయక బాగా కష్టపడి చదవాలి. బానిస భావాన్ని విడనాడాలి. స్వదేశాభిమానం, దేశభక్తిని పెంచుకోవాలి. అలాగని పొరుగు దేశాలను ద్వేషించగూడదు.

ఇలా సద్గుణ రాశిలో కొన్ని మాత్రమే చెప్పట జరిగింది. వాస్తవ జగత్తులో విహరించండి.గాలి మేడలు కట్టకండి. కావున వాస్తవదృష్టితో సద్గుణాలను ఆచరించి ఆదర్శవంతులుకండి. ఇవియేగాక అన్ని విషయాల్లోను ముందుచూపు, జాగ్రత్త వుండాలి.ఒక చెరువులోని కొన్ని చేపల్లో ఒక చేప మరుసటి రోజు జాలరి తమనుపట్టుకుంటాడని తెలిసి ముందు జాగ్రత్తగా ప్రక్క చెరువులోకి ఆ రాత్రికే మారుతుంది. బద్ధకించిన చేపలు పట్టుబడతాయి. కాబట్టి బద్ధక బద్ధులు కాకండి.

మొక్కలకు మూలమైన వేళ్లలో నీరుపోసిన చక్కగా, అందంగా ఎదుగుతాయి. అదేవిధంగా సద్గుణబీజాలు చిన్నారి హృదయాల్లో నాటిన వారు వికాస వంతులై గర్వించదగ్గ ఆదర్శపౌరులవుతారు.

ఒక్క సద్గుణాన్ని పూర్తిగా ఆచరించినను మిగిలినవి క్రమంగా అనుసరిస్తాయి, అలవడతాయి. చేయబడిన కృషి సఫలమవుతుంది. పండ్లతో నిండిన చెట్టు వంగియున్నట్లు, నీటి మేఘం క్రిందికియున్నట్లు సద్గుణాలు కలిగిన వారు నమ్రత, వినయవిధేయతలతో సంస్కారవంతులైయుంటారు.

'శ్రమయేవ జయతే
ధర్మమేవ జయతే
సత్యమేవ జయతే.'

***

దాతలు

1.	శ్రీ వి. చలపతిరావు	రు. 51
2.	శ్రీ. హనుమంతరావు, కూకట్‌పల్లి	రు. 116
3.	శ్రీ. పి. కృష్ణ మూర్తి	రు. 151
4.	శ్రీ. లక్ష్మీనారాయణగుప్త	రు. 150
5.	శ్రీ. ఎమ్. దశరథ్	రు. 516
6.	శ్రీ. షణ్ముఖాచారి	రు. 50
7.	శ్రీ. ఎస్. అంజయ్య	రు. 50
8.	శ్రీ. విష్ణువర్ధన్ రెడ్డి	రు. 200
9.	శ్రీ. బండారు మురళీ మోహనరావు	రు. 1,000
10.	శ్రీమతి డి వరలక్ష్మి	రు. 151